"శ్వేత వరాహకల్పే!

వైవస్వత మన్వంతరే! కలియుగే... ప్రథమ పాదే... జంబూద్వీపే... భరత వర్షే, భరత ఖండే... గోదావరీ తీరదేశే... మహర్షి సాంప్రదాయికాను శీలీ... ఆవస్తంబో... అహంభో... అభివాదయే!"

"స్వాగత మయ్యా ఆంధ్ర మహర్షీ!"

"భో రాజన్ ధన్యోస్మి!"

"అగ్రాసన మలంకరించండి రుషి పుంగవా!"

"సింహాసన మెందుకులే రాజా! దర్భాసన మున్నది కదా!"

"యమునా తీరాన వత్స, కాశ, కరూశ దేశ వాసు లయిన ఆంధ్రు లంతా అభ్యుదయంతో ఉన్నారా?"

ఈ ప్రశ్నకు బదులు చెప్పలేదు ఆపస్తంబ మహర్షి!

"గోదావరీ తీర వానులయిన ఆంధ్రు లందరికీ కుశలమా?" అని ఎదురు ప్రశ్న వేసినారు.

రాజు భిన్నవదను డయినాడు.

"ఓయి మహర్షీ! ఏమని చెప్పనయ్యా! మహాభారత యుద్ధం ముగిసి అయిదు నూర్లు నిండినాయి కదా! ఆంధ్రులు ఎందుకో శావగ్రస్తు లయినారు. మహాభారత సంగ్రామంలో మానధనుడయిన దుర్యోధనుని వెన్ను తట్టి నిలిచినారు కదా ఆంధ్రులు!

గాంధారీ సుతాగ్రజుడు, భానుమతీ మనోహరుడు అయిన కౌరవుడు ధర్మక్షేత్రములో ఆనాడు అలా పరాభూతుడయినాడు కదా!

ఆ తరువాయి ఆతనికి అండగా నిలిచిన ఆంధ్ర జాతి చెట్టుకొకరు పుట్టకొకరు అయినారు. ఈనాడు వారు అందరూ అపప్రథల పాలై క్రుంగిపోతున్నారు.

మీకు తెలియని దేమి మహర్షీ!

గాధేయుని వల్ల శాపగ్రస్తులయి దక్షిణాదికి వలస వచ్చినారు కదయ్యా! విశ్వామిత్ర సంతతి ఈ ఆంధ్రులు! అది చాల దన్నట్లు మనువు మనలను శపించినాడు! మను స్మృతిలో ఆంధ్రులు సామాజిక నియమాలకు నిబద్ధులు కాని నీచ జాతిగా వర్ణించబడినారు కదా! వాస్తవ పరిస్థితులు చెల్లాచెదరయిపోయిన ఆంధ్రులను అయోమయంలో ముంచెత్తినది" అంటూ బదులు పలికినాడు ఫణిగిరిలోని ఆంధ్ర కులపతి నిశుంభుడు.

ఆంధ్రుల మేధానిధి ఆపస్తంబుని మనోమయ జగత్తు కల్లోల గౌతమీ తరంగిణి అయిపోయింది.

గోదావరీ తీరానికి వలస వచ్చిన ఆంధ్రు లయినా క్షేమంగా ఉన్నారని వినేందుకు యమునా తీరాన ఉన్న వత్స, కరూశ, కాశ వంటి ఆంధ్ర జనుల పట్టణాలను విడిచి కొండంత ఆశతో వచ్చినా రాయన!

గోదావరీ తటాన నిరాశ ఎదురు అయింది.

కన్నులు అరమొగిచి రవంతసేపు మౌని అయినారు. ఆలోచనా తరంగాలు ఉవ్వెత్తున జలధి తరంగాల వలె ఎగసి పడినాయి! ఆత్మీయ జనుల అపప్రథలు భావావేశపు జలనిధులై ఆయనను ముంచెత్తినాయి.

"భోరాజన్! ఇందు మనువును కాని మరొకరిని కాని ఎంచవలసిన అగత్యము లే దయ్యా! సామాజిక సూత్రాలకు నిబద్ధత ఉండి తీరవలసిందే!

నిబద్ధత లేని దే జనుడయినా, జాతి అయినా అర్థ విహీనమయి పరువును పోగొట్టుకుంటుంది!

నా జాతి జనులను ఉద్ధరించుకోవా లన్న ఆరాటంతోనే యమునా తీరం నుంచి కదలి వచ్చాను.

నా గురుదేవు డయిన బోధాయనుని సాక్షిగా నాకు ఆదర్శమూర్తు లయిన ఉద్దాలక, వాజసనేయ మహర్షుల పదరాజీవాలు సాక్షిగా, ఆంధ్ర సంస్కృతికి సాక్షీభూతమై యుగయుగాల జీవధార రస కల్లోలని అయిన ఈ గౌతమీ స్రవంతి సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

ముప్పది ఆరు సంవత్సరాల బ్రహ్మచర్యంలో నేను సంపాదించుకున్న సమస్త శక్తులనూ సమీకరించుకుని నా జాతి జనులను ఉద్ధరించుకుంటాను.

భరత ఖండంలో భావిభారత జాతి జనుల మధ్య తల ఎత్తుకుని తిరిగేలా ఆంధ్రుల్ని తీర్చిదిద్దుకుంటాను.

కాలసర్పం కాటందిన కారణంగా పరాజయాలకు, పరాభవాలకు లొంగిన నా సోదర ఆంధ్రులను జాతి జీవన స్రవంతిలో సమ్మిళితం చేస్తాను.

ఆ గాధి నందనుడయిన విశ్వామిత్రుడు శపించు గాక...

ఆ మను ధర్మకారుడు నీతి బాహ్యులని హసించుగాక...

ఇదం బ్రాహ్మ్యమిదంక్షాత్రం! శాపాదపి శరాదపి..."



# అంకురం

## లల్లాదేవి

అంటూ కఠోర మయిన ప్రతిజ్ఞ చేశారు మహర్షి!

ఫణిగిరి పాలకు డయిన నిశుంభుడు ఉప్పొంగిపోయినాడు. ఆంధ్ర జనులు హర్షధ్వానాలు చేశారు.

ఓయీ మహర్షీ! ఈ గోదావరీ తటాన మీ ఆశ్రమం నిర్మించు కొనండి. మీరు సాధించలేనిది ఏమి?

క్షేత్రరేఖా గణితమున "శుల్బ" సూత్రమును రచించిన అపార గణాంక శాఖా విజ్ఞాన మూర్తివి!

యజుర్వేదీయమైన తైత్తిరీయ సంహితా బ్రాహ్మణములలోని కఠ మహర్షి చెప్పిన ఎనిమిది కాండముల 'కాఠక'ములను ఏకాగ్ని కాండతో సమన్వయించిన అపురూప విజ్ఞాన సాగరుడవు.

యజుషీయములో ఆంధ్ర శాఖను ఏర్పరచి వేదవిధిలో ఆంధ్రులు అంతర్భాగమని శాశ్వత ప్రాతిపదిక కల్పించిన మహనీయ జ్ఞానమూర్తివి!


యజర్వేదములో ఆంధ్ర పాఠ మనగా అది భారతీయ జీవన స్రవంతిలో ఆంధ్రుల ఔన్నత్యమే కదా!

అంత సాధించిన వాడవు నీ ప్రజలను నీవు కాపాడుకొనలేవా! మహర్షీ ఉద్యమించండి!

మీ వెనుక నా అండదండ లున్నాయి! మీ పాదాల సాక్షిగా మీ కృషితో చేయి కలిపి నడుస్తానని వాగ్దానం చేస్తున్నాను. ఇంక భవిష్యత్తులో ఆంధ్రులు అఖిల భారతావనికి ఆదర్శమూర్తులు కావాలి" అంటూ అంజలి ఘటించాడు రాజు.

"తథాస్తు! యద్భావం తద్భవతు!" అంటూ కమండలంలోని పవిత్ర జలాలను పాణిపల్లవాల మీదుగా భూదేవికి అర్పించి నారు మహర్షి!

** ** **



తపన్సు అనగా నత్యములను అన్వేషించుటకు, ఏకాంతమును ఆశ్రయించుట!

పవిత్రమయిన త్యాగమయమయిన తపస్వి జీవితాన్ని ఆశ్రయించిన పురుషుడు అన్వేషించిన నత్యాలు వ్యక్తి ముక్తి కారకాలు కావచ్చు!

కాని ఆ నత్యాన్వేషణ లోక కల్యాణ కారణమై, జాతి జనుల శ్రేయఃకామనతో కొనసాగినప్పు డది అన్నింటి కన్న ఉత్తమమయిన తపన్సు!

గోదావరీ తీరాన అలాంటి తపన్సు ముగించి జనావానమయిన ఫణిగిరిలో ప్రవేశించి నారు మహర్షి!

జనగణాలు సింధు తరంగాలై ఉప్పొంగినాయి. ఆయనకు ఉన్నతానన మిచ్చి రాజు, మంత్రులు, సేనాపతులు, శంఖాలకు పద్మాలకు పడగ లెత్తిన నంపన్నులు, తదాదిగా ఉన్న ఆంధ్ర జను లంతా చేతులు కట్టి నిలిచినారు.

"ఓయీ మహర్షీ! ఈ ఆంధ్ర జాతి జనుల సామాజిక నీతి జీవనానికి మీరు ఆదేశించు సూత్రము లేమి?" అని అంజలి ఘటించి అడిగాడు రాజు.

"భేరాజనే! నా అన్వేషణ పూర్తి అయింది.

ఆంధ్ర దేశాన్ని పాలించుతున్న ఓ ప్రజానాయకా విను!

నంన్కరణ అనేది ప్రారంభం కావలసింది ప్రజల నించి కాదయ్యా! ప్రభువు నించి! ఈ నంగతి నీవు ముందు గుర్తించాలి! ప్రజలను పాలించేందుకు నీకు కొన్ని సూత్రాలను విధిన్తున్నాను.

నీవు ఆంధ్రులను మంచిగా పాలించ దలుచుకుంటే, వారి ఉన్నతిని కోరి ఉద్ధరించా లనుకుంటే నువ్వు నా మాటలను శ్రద్ధామూర్తివి అయి ఆలకించాలి!

కరువు కాటకాలను ఎదుర్కొనేందుకు రాజు నర్వదా నన్నద్ధుడయి ఉండాలి! పాలకుని వద్ద రెండు నంవత్సరాలకు సరిపడు ధనము, ధాన్యము ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి!

ప్రభుత్వాలు విత్తుపడితే ప్రజలు చిత్తు అవుతారు.

స్త్రీలు, విద్యార్థులు, వయోవృద్ధులు, రోగగ్రస్తులు, అంగవైకల్యము కలిగిన వారి నుంచి, మతాన్ని నమ్ముకుని జీవించే నిరుపేదల నించి రాజు పన్ను రాబడి చేయరాదు. వారికి రక్షణ కల్పించగలగాలి!

పండిన పంట లోంచి ఆరో వంతు రాజు గ్రహించాలి. వ్యాపారుల నించి సేకరించే పన్నులో నమాజ శ్రేయన్సుకు ఉపయోగపడే వ్యయాన్ని తగ్గించాలి!

రాజధానికి దూరంగా ఉండే గ్రామాలకు రాజు రక్షణ కల్పించాలి! గ్రామాలలో జరిగే దొంగతనాలకు రాజే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలి!

చతుర్వర్ణాలు ఒకరి నొకరు అవహాసించుటకు కాదు. అందరికి నమానమయిన సామాజిక గౌరవం ఉండాలి! విద్యాధికుడు, వయోవృద్ధుడు అయిన వ్యక్తి ఏ వర్ణము వా డయినా మిగిలిన అన్ని వర్ణాల వారు గౌరవించాలి! అలాంటి వ్యక్తి వచ్చినప్పుడు అభ్యుద్ధానం చెయ్యాలి!

రాజు అధీనములోని నమన్తమూ ప్రజలదే! వారికే చెందాలి! భేరాజన్! ఆంధ్రుల కోసం మనువును కాదని నేను మరొక సిద్ధాంతాన్ని బోధించదలచినాను.

ఒక వ్యక్తిని అగ్నిసాక్షిగా పెళ్ళాడిన ఆమెకు కలిగిన నంతానం ఔరసుడు! అక్రమ నంతానానికి ఔరసునితో పాటు నమాన స్థాయి కల్పించాడు మనువు.

ఆస్తిలో వాటా కూడా ఇచ్చాడు!


ఇది నమాజ శ్రేయన్సు కాదు.

ఔరసుని కా ఆస్తిలో వాటా ఇవ్వాలి! ఇకముందు ఆంధ్రు లెవ్వరికీ అక్రమ నంతానం ఉండరాదు. ఉన్నా వారికి ఔరసునితో నమానస్థాయి లేదు.

అక్రమ నంతానానికి ఆస్తిలో వాటాని నేను నిషేధిన్తున్నాను. ఇలా చేయటం జాలి లేక కాదు.

అక్రమ నంతానం కలిగే ఒరవడులు ఈ విధంగా అరికట్టబడతాయి. కాని మనువు ఈ నంగతిని మర్చిపోయినాడు. ఆంధ్రులు ఈ దుర్నీతిని విడనాడుతున్నారు!

అక్రమ నంతానానికి ఔరసునితో నమాన స్థాయి ఉన్నప్పుడు వివాహ వ్యవస్థ అర్థంలేనిది అవుతుంది.




ఆ విధంగా స్త్రీని మనువు వంచించాడు! అందుకే అక్రమ నంతాన విషయంలో మనుధర్మ సూత్రాలన్ని త్రిప్పి కొట్టాలని నేను మీ అందరికీ మనవి చేన్తున్నాను. మీకు నమ్మతమేనా?" అని ప్రశ్నించారు మహర్షి!

ఆంధ్ర జనగణమనః కేదారాలు విరగపూచినాయి. ఆంధ్ర ప్రజా హృదయ ఆనంద తరంగాలు సింధుతరంగాలై విప్లవించినాయి.

"అవును. అవును" అన్న కేకలు మిన్నుముట్టినాయి!

"ఆంధ్రులారా! నా సోదరులారా! ఈ రోజు అత్యంత పర్వదినం అయింది! ఆంధ్రులు స్త్రీలను గౌరవించిన పండుగ ఇది! ఆంధ్రులు భరతఖండ చరిత్రలో మొట్టమొదటిసారిగా మనువును కాదని అక్రమ నంతానాన్ని నిషేధించారు. అంటే స్త్రీ ఆత్మగౌరవాన్ని మన్నించా రన్న మాట!

మనుధర్మ శాస్త్రంలో ఇలాగే స్త్రీలను అవమానించే విధులు కొన్ని ఉన్నాయి. స్త్రీలకు కొన్ని నిషేధా లున్నాయి. అవి ప్రజా జీవితంలో కలిసిపోయినాయి. ఆంధ్రులలో అవి మరింత వికటించినాయి! అందువల్లనే చరిత్ర హీనమయిన ఈనాటి ఈ దశ నంప్రాప్తమయింది. తిరిగి వారి గౌరవం వారికి దక్కాలంటే ప్రజా జీవితంలోంచి కొన్ని అపోహలు తొలగిపోవాలి!

వాటిని తొలగించేందుకే నేను దేశయాత్ర నంకల్పించినాను. ఆంధ్ర గణాలు ఎక్క డెక్క డున్నాయో అక్కడ పర్యటించి వారి జీవితాలకు సూత్రబద్ధమయిన రూపుదిద్దుకుంటాను. ఇది నా విధి అనుకుంటున్నాను.

నా తను మనః ప్రాణాలను ఈ ఆంధ్ర ప్రజల ఔన్నత్యానికే అర్పించుకుంటాను! ఇంక శెలవు!"

అందరికీ వీడ్కోలు చెప్పి పర్యటన ప్రారంభించారు మహర్షి!

తపన్సమాధిలో తన కనుల ముందు ఆవిష్కృతాలయిన అద్భుత నత్యాలను ప్రజలకు పంచి ఇవ్వాలి!

ఆంధ్రుల నంన్కృతి కేతనం విహాయన వీధుల్లో రెపరెపలాడాలి! వారి నంస్కారం ప్రపంచానికి ఆదర్శం కావాలి!

ఒక జాతి గౌరవించబడాలంటే దానికి నంన్కృతి కావాలి.

ఆ నంన్కృతి అందరికీ ఆదర్శప్రాయం కావాలి.

ఆపస్తంబుని ప్రేరణతో ఆంధ్ర జాతిలో అటువంటి సాంన్కృతిక విప్లవం ప్రారంభమయింది!

ఆ మహర్షి పర్యటన వారి భ్రాంతులను తొలగిస్తోంది.

** ** **

"ఓయీ బుడుతా ! ఆ కనుపించే కొండ పేరేమిటిరా?"

"రామగిరి అంటారు స్వాములూ !"

"శ్రీరామగిరి కదరా !"

"అవునండి సాములూ !"

"నే పేరేమిటిరా బుడుతా?" బాలుడు నమాధాన మివ్వలేదు. కనుకొలకుల నించి భాష్పకణాలు రాలుతున్నాయి.

"ఓయీ ! ఎందులకు ఆ కన్నీరు?"

"నేను నా తల్లిదండ్రులను విడిచిపోవుచున్నాను."

"ఎక్కడి కేగుచున్నావోయీ !"

"ఏమో ! నాకే తెలియదు !"

"నీ కేమయినది? ఇలా చేయవలసిన అగత్యమేమిటి?"

"నా తండ్రి నన్ను నిరాదరము చేసినాడు. విద్యార్థు లయిన సహ పాఠులు అవహస్యము చేసినారు. గురువు నిరాదరించినాడు. నా తల్లి తప్ప మిగిలిన వారందరూ నన్ను కించేపరుచుతున్నారు. నే నెందుకు బ్రతకవలయును స్వాములూ?"

"పది సంవత్సరముల బాలుడవు. నే నెందుకు బ్రతకవలయు నని అడుగుతున్నావా? ఆంధ్రుల బాలకుడవేనా?"

"ఆంధ్రుడను కాబట్టే నాకు ఈ అగచాట్లు."

"అట్లందు వేమోయీ ! ఆంధ్రు డయిన అనాదరమా?"

"అంతే కదా స్వాములూ ! అలనా డెప్పుడో విశ్వామిత్రుడు శపించగా గౌతమీ తీరానికి వచ్చారట. మా పూర్వులు ! ఆ తరువాత ఎగ్గుసిగ్గులు లేక అధర్మపక్షన కురుసైన్యంతో కలిసి పాండవుల మీద పోరాడినారట !

అధర్మ యుద్ధంలో పురుషులంతా చనిపోగా మిగిలిన స్త్రీలు అంగవికలురు, వృద్ధులు చెట్టు కొకరు, పుట్ట కొకరు అయిపోయారట ! నీతిని కోల్పోయినారట !

మాకు సమాజమే లేదట ! కట్టుబాటులు లేవట ! నా తల్లికి చాలాకాలము పెళ్ళి కాలేదట !

చివరకు రోగగ్రస్తుడయిన ఒక వృద్ధుని పెళ్ళి చేసుకొన్నది. అతడు సంతాన ప్రాప్తికి అనర్హుడు. ఒక మాగధేయునికి నియోగించగా నేను పుట్టానట

అవమానకరమైన ఈ జన్మ నా కెందులకు? చనిపోవాలని ఇల్లు వదలి వచ్చాను" అంటూ దీనమయిన తన కథ వినిపించాడు బాలకుడు.

సంయమి అయినా ఆపస్తంబుడు చలించినాడు. ఆయన యోగపటిమతో తళుకు లీనుతున్న అపాంగములు కరుణతరంగిణులు అయినాయి.

"ఓయీ డింభకా ! పది సంవత్సరముల ప్రాయానికే ఈ ప్రపంచము మీద విరక్తి కలిగినదా

నీతిబాహ్యు డయిన ప్రభువు పాలనలో ప్రజలకి అధోగతి !

ఈ విపరీతానికి నీ మిత్రులు కారణం కాదు. నీ తండ్రి, నీ గురువు కాదు.

రాజే ఇందుకు కారణము. నీవు అతనినే ప్రశ్నించాలి ! హృదయ దౌర్బల్యం క్షుద్రమయినదని నీ గురువు ఇంకా బోధించలేదా! క్షుద్రం హృదయ దౌర్బల్యం !

ఇప్పుడు రామగిరిని పాలించే రాజు ఎవ్వడు?" అతనికి మనోధైర్యాన్ని అందిస్తూ ప్రశ్నించారు మహర్షి !

"ఒకానొక మంగధేయ క్షత్రియుడు."

"నీవు అతనినే ప్రశ్నించాలి. భయమా?"

"మృత్యువును కోరి ముందడుగు వేసిన వాడను. జీవితేచ్ఛను విడిచినప్పుడే భయాన్ని కూడా ఒదులుకున్నాను."

"భళారే బాలకా ! చిరంజీవివి కాగలవు. నాతోరా అంటూ రామగిరి వైపు దారితీశారు మహర్షి !

బాలకుడు అతని వెంట అడుగులో అడుగువేశాడు. మాగధేయ మండలాధ్యక్షుడు

## ఉప్పు నిక్షేపం

'ఉప్పు తిని బ్రతకడం' అనేది తెలుగులో బాగా ప్రచారంలో ఉన్న నానుడి. డబ్బును కనుగొనకముందు లావాదేవీలకు ద్రవ్య మార్పిడి జరుగుతుండేది. అందరికీ అత్యవసరమైన ఉప్పును డబ్బుకు బదులుగా మార్చుకుంటుండేవారు. డబ్బు వచ్చాక ఉప్పుకి ఈ అవసరం తీరిపోయినా కృతజ్ఞతకి సంకేతంగా నిలిచిపోయింది. ఇంతటి ఘనచరిత్ర గల ఉప్పుని, అతి పెద్ద నిక్షేపం రూపంలో రష్యన్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సోవియట్ యూనియన్‌లోని బస్‌కున్‌చాక్ సరస్సులో ఎంతటి ఉప్పు ఉందంటే అది వేలు సంవత్సరాల పాటు ప్రపంచంలోని అందరి ప్రజల, అన్ని పారిశ్రామిక అవసరాలను తీర్చగలదట.

-కె. ఆర్. కె. మోహన్

రూపుకట్టిన అహంకారిలా సింహాసనం మీద అధిష్ఠించాడు.

ఆతని చిరునవ్వులలో శీతగ్నులు ప్రజ్వరిల్లుతున్నాయి. మహర్షి దివ్యమయిన ఆశీస్సులతో బాలుడు కోవిదుడయి. డు. గుండె దిటవు తెచ్చుకొన్నాడు.

"రాజా ! అభివాదము లయ్యా !" అన్నాడు.

"ఓయీ బాలుడా ! ఎవడవు నీవు? సభా ప్రవేశము చేసినావేమి? ఇది పెద్ద లుండుచోటు అని తెలియదా నీకు?"

"పెద్దలు నాకు న్యాయము చేగలరన్న నమ్మికతో వచ్చాను."

"నీకు మా పాలనలో అన్యాయము జరిగినదా?"

"అవును. అన్యాయమే జరిగినది."

"ఓయి బుడుత ! గట్టి పిండానివే ! చేసిన వారెవరు?"

"మీ వల్లనే నాకు అన్యాయము జరిగిన దయ్యా !"

ఈ సమాధానము విని రాజు రవంతసేపు నిరుత్తరు డయినాడు.

సభాప్రాంగణం తల పూవు కింద వడ్డా వినిపించేంత నిశబ్దంగా అయింది, సభికులు ఊపిరులు బిగపట్టారు.

"ప్రాణముల మీద ఆశ తీరిపోయినదా?"

"అనువులపై ఆశతో పాటుగానే భయము కూడా తీరిపోయినది."

"నీతో మా కేమిటి సంబంధము?"

"నీవు పాలకుడవు కావా?"

"అవును. మేమే పాలకులము."

"నేను పాలితుడను కానా?"

"అందుకు సందేహ మేమున్నది?"

"మనది పాలక - పాలితుల సంబంధమే నందురా?"

"యుక్తి వాదము బాగున్నది ! కాని మావల్ల నీకు జరిగిన అపకార మేమున్నది? నీ మొగము మాకు తెలియునా?"

"పాలక - పాలిత సంబంధములో ముఖపరిచయా లుండవలసిన అగత్యము లేదు. మీ పరిపాలనలో లోపము వల్ల నాకు అపకారము జరిగినది."

రాజు కన్నులు ఎర్రన అయినాయి.

"వాచాలుడా ! మా పరిపాలనలో లోపములా? మాగధేయ క్షత్రియపుత్రులము ! గంగా తీర వాసులకు తిరుగులేని ఏలికలము.

శ్రీరామగిరిలో మా కీర్తి కౌముదులు నలువంకలను పరచిన వారము. మా పాలనలో దోషము లెన్నుటకు నీ వెంతటివాడవు?


ఇంకా పాలబుగ్గల నిగ్గు తగ్గని బాలకుడవు, కాబట్టి బ్రతికిపోయినావు. లేకున్న నీ కంఠము ఉరికొయ్య ఉయ్యాలగా వ్రేలాడుతూ ఉండేది."

"రాజా ! నా అభియోగము ఆలకించు. అందు వాస్తవము లేకున్న ఉరిశిక్ష విధించు."

రాజు గుర్రున చూశాడు. అతనిలో కోపతరంగాలు లేస్తున్నాయి. కాని అభియోగ మున్నది అన్న తరువాత వినాలి గదా ! కోపతాపాలను రవంతసేపు నమయించుకొన్నాడు.

"నీకు జరిగిన నష్టమేమిటో వివరించు" అన్నాడు.

"నన్ను నా తండ్రి అనాదరించినాడు. సహ పాఠులు అపహాస్యము చేసినారు. గురువు గురుకుల పాఠశాల నుండి బహిష్కరించినాడు.



నేను దిక్కులేని వాడయినాను.''

"అది నీ దురదృష్టము. ఇందులో మా తప్పిదము లేదు. వా రలా శిక్షించుటకు నీ రాలుగాయి తనము కారణము కావచ్చు.''

"రాజా అందుకు కారణము నా ప్రవర్తన కాదు. నా పుట్టుక.''

"ఓ ! అదా కారణము? నీ తల్లిదండ్రు లెవరు?''

"నా తల్లి ఆంధ్ర వనిత ! నా తండ్రి మాగధేయుడు.''

"ఆంధ్ర క్షేత్రమున మాగధేయ బీజమా? వర్ణసంకరము నరకప్రాయ మయినది. నీవు పాపాంకురానివి ! మహోదయు లయిన ఆర్యదేవు లెందరో అధిష్ఠించిన పవిత్ర సభాస్థలిని ఎలా ప్రవేశించినావు. నిన్ను బహిష్కరిస్తున్నాను'' అంటూ కన్నులు ఎర్ర చేశాడు మాగధేయుడు.

భటులు ఆ బాలకుని ఎత్తిపట్టి సభాస్థలిని దాటించినారు. అపస్తంబుడు ఆతనిని ఆదుకున్నారు. అక్కున చేర్చుకున్నారు. "నాయనా ! ఈ రాజుకు తగిన గుణపాఠం నేర్పించేందుకు మంచి భూమిక చేసినావు !'' అంటూ తీసుకుపోయి ఆతని తల్లికి అప్పగించారు.

"ఈ బాలకుడు నీవాడేనా?''

"అవునయ్యా ! క్షాత్ర బాలుడే ! నా కుదయించిన అంకురం. ఆలోచనాగత ప్రాణి ! వయసుకు మించిన మాటలు వీనివి ! వాచాలుడు, కదా ! మీ వల్ల ఏదయినా అపచారం చేశాడా?''

"లేదమ్మా ! ఉపకారమే చేశాడు. తన గురించి రాజుకు చెప్పి రంగస్థలం సిద్ధపరిచాడు.''

"స్వామీ ! తమ రెవరో సిద్ధపురుమని పలె ఉన్నారు?''

"నీకు సహోదరుడ నమ్మా ! అపస్తంబుడను ! నీవలె ఆంధ్రజాతి సంజాతుడను.'' దబ్బున వారి పాదాలమీద వాలిపోయింది ఆ తల్లి !

ఆయన ఆంధ్ర జనగణ సముద్ధరణ చేస్తూ తిరుగుతున్నారని ఆ వాడలో ఆంధ్రు లందరికీ తెలుసు !

కకావికలయిన ఆంధ్ర జనగణమనః కేదారాలతో ఆత్మవిశ్వాసమనే క్రొత్త మొగ్గ తొడిగించిన ధీశాలి అని అందరూ విన్నారు.

## మతం మార్చుకున్న ప్రేతం

ఇతర మతాల వారి వలెనే మహమ్మదీయులు కూడా భూతప్రేతాలను నమ్ముతారు. వారిలో కూడా అట్టి వాటిని పారద్రోలే మంత్రవేత్తలూ ఉన్నారు. అయితే ఇటీవల సౌదీ అరేబియాలో ఒక విచిత్ర పద్ధతిలో ప్రేతాన్ని పారద్రోలారట. అక్కడ ఒక అమ్మాయికి ప్రేతం పట్టడంతో ఫిట్స్ వస్తుండేవట. హేమాహేమీలైన వైద్యులు ఎంత ప్రయత్నించినా అవి తగ్గలేదట. చివరకి ఆ అమ్మాయిని ఒక మహమ్మదీయ భక్తుని దగ్గరకు తీసుకువెళ్ళారట. ఆయన మంత్రతంత్రాలు వేయడంతో పాటు ఆ ప్రేతాన్ని ఇస్లాం మతంలోకి మార్చేశాడట. ఆ దెబ్బతో ఆ ప్రేతం కాస్తా ఆ అమ్మాయికి టాటా చెప్పి, పుంజాలు తెంపుకొని పరుగు పుచ్చుకొందట. ఇంతకీ ఆ ప్రేతం అంతకు ముందు ఏ మతానికి చెందిందో !

-కె. ఆర్. కె. మోహన్

వారి అవతరణ వార్త విని ప్రాంత వాసులయిన ఆంధ్ర గణాల వారందరూ పరుగున వచ్చారు.

ఆయన బోధనలు విని మనసులలో పేరుకుపోయిన అనాచారాలను క్షాళనం చేసుకుంటున్నారు.

క్రమంగా ఈ వార్త ప్రభువులను చేరుకుంది. రాజ గురువును వెంటబెట్టుకుని పరుగు పరుగున వచ్చాడు రాజు. ఆయన పాదాలమీద పడిపోయినాడు.

"వేదాలతో ఆంధ్ర పాఠం కల్పించిన ఓ మహిమాన్విత యశో విశాలా ! అపస్తంబ మహర్షీ ! మీరు నేరుగా రాచనగరుకే రావలసింది'' అన్నాడు.

"నాయనా ! నాకు రాజులతో నిమిత్తమేమి? ప్రజలతో పని పెట్టుకున్నవాడను. కాని నీ కొక అపురూపమయిన కానుక తెచ్చాను. స్వీకరిస్తావా?''

"మహాప్రసాదం రుషివర్యా !'' అంటూ అంజలి ఘటించాడు.

"మహర్షీ ! ఇది మీ తపఃశక్తితో సృష్టించినారా? ఇంతటి ఘనమయిన ఫలాలు ఉంటాయని నే నెన్నడూ విననయినాలేదు. ఇది మీ తపోసృష్టి అయి ఉండాలి.''

"కాదయ్యా ! ఒక తోటమాలి ఆమ్ర శాఖను గుమ్మడి తీవలతో సంకరించి దీన్ని సృష్టించాడు. అపురూపమయిన ప్రమాణం కల ఈ ఫలాన్ని నాకు బహూకరించినాడు.''

"మహాప్రసాదం గురుదేవా ! వృక్షజాతులలో సంకీర్ణమయిన జాతులు ఉత్తమ ఫలాలను ఇస్తాయి.''

"భేరాజన్ ! వృక్ష జాతులే కాదు. మానవ క్షేత్రాలయినా సంకీర్ణ మయినప్పుడు మంచి ఫలితా లొస్తాయి.''

"మహర్షీ ! మనువు వర్ణసాంకర్యాన్ని నిషేధించారు కదా !''

"అవునయ్యా ! నిషేధించాడు. కులీనులు నిమ్నజాతీయులను వివాహమాడవచ్చని విధించాడు. అంతేకాదు. నియోగించిన విధానంలో ఊసరక్షేత్రాలను సైతం సస్యశ్యామలం చేసుకోవచ్చని చెప్పాడు ! కాని అందువల్ల స్త్రీలు అవమానితలు అవుతున్నారు. కులీనులు నిమ్నజాతులనే వివక్ష లేకుండా ఎవరు ఎవరినయినా పెళ్ళి చేసుకోవచ్చు !

కాని విధిగా ఒక పురుషుడు ఒక స్త్రీని వివాహమాడి సాంఘిక వ్యవస్థ పవిత్రతని, స్త్రీల గౌరవాన్ని కాపాడాలని నేను విధిస్తున్నాను. ఇదే మా ఆంధ్ర జాతి ఆదర్శం !'' అన్నారు మహర్షి.

రాజు అంజలి ఘటించాడు.

"రాజా ! ఆమ్ర ఫలం నీకు నచ్చిందా?''

"ఇది సంకీర్ణ జాతి ఫలం కదా బహుమేలైనది గురుదేవా !''

"మరి మానవ జాతుల మధ్య వర్ణాలనే అంతరాలను ఎందుకు ఎంచుతున్నావయ్యా !''

రాజు తల దించుకొన్నాడు. తాను సభనించి బహిష్కరించిన బాలకుడు మహర్షి ప్రక్కనే ఉన్నాడు !

"మహర్షీ ! ఈ ప్రొద్దునుంచి వర్ణ నిషేధాలన్నింటిని సడలించుతున్నాను. నియోగ పద్ధతి నా రాజ్యంలో ఆమలుజరుగరాదని ప్రకటిస్తున్నాను'' అన్నాడు రాజు.

సంకీర్ణ వర్ణాంకురం అయిన బాలకుడు ఫక్కున నవ్వాడు. *

